# వేధింపులు, హత్యలు తప్ప అభివృద్ధే లేదు

## ఎస్టీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ దారునాయక్

**మాచర్ల, నవంబరు 4 ప్రభాతవార్త:** జగన్‌మోహన్‌రెడ్డి మూడేళ్ల పాలనలో కేసులు పెట్టి వేధించడం, హత్యలు తప్ప అభివృద్ధే లేదని ఎస్టీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ దారునాయక్ విమర్శించారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు, ఆయన కుమారుడుపై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాలపై దాడులు, హత్యలు చేస్తూ అరాచక పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధి చేతకాకనే కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు.



విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చేశారని ఆవేదన చెందారు. 941 నామినేటెడ్ పోస్టులు ఉంటే 800 పోస్టులు ఆయన సామాజిక వర్గానికే దక్కాయన్నారు. పోలీసులు వైసీసీ కార్యకర్తల్లా పనిచేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ నేతలు ఎవరిపై కేసు పెట్టమంటే వారిపై పోలీసులు కేసులు పెడుతున్నారన్నారు. ప్రభుత్వాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారని, రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మాచర్ల నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమన్నారు. ఫ్లెక్సీలు వేసుకోవడం తప్ప అభివృద్ధి జరిగిందేమీ లేదని విమర్శించారు. ఈ సమావేశంలో టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాతులూరి కుమార్, మాచర్ల మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, దుర్గి మండల అధ్యక్షుడు జానకి రామయ్య, పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, గుండాల శ్రీనివాస్ యాదవ్, ప్రకాష్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

**రూ. 20 వేల ఆర్థికసాయం**

బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు టీడీపీ నేతలు ముందుకు కదిలారు. ఆ కుటుంబానికి భరోసా కల్పించేందుకు ఆర్థికసాయం చేశారు. పట్టణంలోని 30వ వార్డుకు చెందిన టీడీపీ కార్యకర్త అనపర్తి నాగులు ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందారు. దీంతో ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు టీడీపీ నేతలు శుక్రవారం నాగులు గృహానికి చేరుకొని ఆయన కుటుంబసభ్యులకు రూ. 20వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో కుర్రి శివారెడ్డి, కొమెర దుర్గారావు, మాచర్ల బాబు, కంభంపాటి బాబుఖాన్, నాగూర్‌బాషా, నేరేటి వీరాస్వామి, బొల్లెద్దుల ప్రకాష్, మున్నా హనుమంతు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మాలదారులకు అన్నదానం

**మాచర్ల, నవంబరు 4 ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన పులుసు దశరథరామిరెడ్డి మనుమరాలు ఐశ్వర్యరెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం పట్టణంలోని శ్రీమాతా పూర్ణేశ్వరి అమ్మవారి ఆలయంలో నిర్వహించారు. ఐశ్వర్యరెడ్డి, కుటుంబసభ్యులతోపాటు పట్టణంలోని న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి దంపతులు ఆలయంలోని అయ్యప్పస్వామికి పడిపూజ జరిపారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు గావించారు. ఈ సందర్భంగా మాలదారులకు, భక్తులు సుమారు 500 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బాలగురవయ్య, చిన్ని సత్యం, పాలువాయి భాస్కర్, వాసు, బచ్చు వెంకటేశ్వర్లు, పోలా సత్యం, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.



# పాస్‌పోర్ట్ అధికారిపై పోలీసులకు ఫిర్యాదు

**నకరికల్లు, నవంబర్ 4 ప్రభాతవార్త :** స్థానిక పెద్ద పోస్టాఫీస్‌లో ఉన్నటువంటి పాస్‌పోర్ట్ కార్యాలయంలో విధులు నిర్వహించే అధికారిపై మహిళ ఒకరు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దచెరువుకు చెందిన వేముల నాగలక్ష్మి పాస్‌పోర్ట్ కోసం కార్యాలయానికి వచ్చారు. పాస్‌పోర్ట్ అధికారిగా ఉన్న జగన్నాధరావు ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో నాగలక్ష్మి ఎదురు తిరిగి దేహశుద్ధి చేసింది. అంతే కాకుండా జగన్నాధరావుపై వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కోర్టు ఆవరణలో మృతదేహం

**నకరికల్లు, నవంబర్ 4 ప్రభాతవార్త :** స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో ఓ వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు శుక్రవారం గుర్తించారు. వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు చిలకలూరిపేటకు చెందిన మహబూబ్ సుభానిగా పోలీసులు గుర్తించారు. వన్‌టౌన్ ఎస్.ఐ. నిమ్మకూరి వెంకటేశ్వరరావు తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ నెల 2వతేదీన ఆస్తి తగాదాలకు సంబంధించి కోర్టు వాయిదాకు హాజరైనట్లు తెలిపారు. టివిఎస్ వాహనంపై వచ్చిన సుభాని మూత్ర విసర్జనకు వెళ్ళి హఠాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఆయన కుమారుడు సెల్‌ఫోన్‌కు కాల్ చేసినా సమాధానం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్ట్‌మార్టం చేస్తున్నట్లు ఎస్.ఐ.వెంకటేశ్వరరావు తెలియజేశారు.

# సాతులూరు గ్రామంలో ఫ్యామిలిడాక్టర్ కార్యక్రమం

**నాదెండ్ల, నవంబర్ 4, ప్రభాతవార్త:** మండలంలోని సాతులూరు గ్రామంలో శుక్రవారం ఫ్యామిలిడాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ జతిన్, డాక్టర్‌శ్వేత పాల్గొని గ్రామానికి చెందిన 50మందికి వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి డి కావేరి, ఎయన్‌యం రాజేశ్వరి, యంంవి హెచ్ యన్ ఎడుకొండలు, పవన్‌కుమార్ రెడ్డి, సాంబశివరావు, యంపిటిసి పాటిబండ్ల రాజేశ్వరి, జి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కె వెంకాయమ్మ మృతిపట్ల నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు

**చిలకలూరిపేట, నవంబర్4, ప్రభాతవార్త:** మండలంలోని వేలూరు గ్రామానికి చెందిన సిపిఐ నాయకురాలు కొండ్రగుంట్ల వెంకాయమ్మ శుక్రవారం మృతిచెందారు. కాగాఆమె భౌతికకాయాన్ని సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ, గ్రామ సర్పంచ్ బొంతా తిరుపతయ్య, పార్టీ నాయకులు కందిమళ్ల వెంకటేశ్వర్లు, తాళ్లూరిబాబూరావు, పేలూరి రామారావు, బొంతా సుబ్బారవు, కరణం కోటేశ్వరరావు, సురభి రాజు, తంగిరాల జయరత్నం, బొంతా శేషయ్య, చైతన్య, బీమయ్య, లక్ష్మయ్య, పూర్ణమ్మ, బొంతా భగత్‌సింగ్‌లు సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె భర్త సిపిఐ నాయకుడు కొండ్రగుంట రామయ్యను పరామర్శించి తమప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

# రంగస్థల కళాకారిణి షంషునీనసాకు సత్కారం

**రేపల్లె, నవంబరు 4, ప్రభాతవార్త :** శక పురుషుని శత జయంతి మహోత్సవాల సందర్భంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో తెనాలిలోని పెమ్మసాని థియేటర్లో సంవత్సరంపాటు జరుగనున్న ఎన్టీఆర్ ఉచిత సినిమా ప్రదర్శనలో భాగంగా శుక్రవారం శృంగారరాముడు చిత్రం ప్రదర్శించారు. 200 మంది సినిమాను తిలకించారు. శతజయంతి సత్కారాల పండుగ రోజుకొక కళాకారునికి సత్కారం కార్యక్రమంలో భాగంగా ప్రముఖ బుర్రకథ, రంగస్థల కళాకారిణి షంషున్నీసాను తెదెపా నాయకులు అన్నం మల్లీశ్వరి, కొరివి సుభాషిణి, అన్నం సరోజని, అన్నం వెంకటరమణ, అన్నం ప్రసన్న, అన్నం రాజ్యలక్ష్మిలు సత్కరించారు. కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, ఈదర శ్రీనివాసరావు, అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవానీ, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, గుమ్మడి ప్రసాద్, నల్లూరి శ్రీనివాస్, మందరపు శ్రావణ్, డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి దాడిలో గాయపడిన బాజీని పరామర్శించిన మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, నవంబర్4, ప్రభాతవార్త:** పట్టణంలోని మద్దినగర్‌కు చెందిన టిడిపి మైనారిటి నాయకుడు షేక్ బాజీ (ఆర్మి)వైసిపి కార్యకర్తల దాడిలో గాయపడిన సంగతి విదితమే. కాగా శుక్రవారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు గుంటూరు రమేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాజీని పరామర్శించారు. ఆసుపత్రి డాక్టర్లతో బాజీ ఆరోగ్యపరిస్థితి అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. బాజీ కుటుంబసభ్యులకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటు ందని, అధైర్యపడకుండా ఉండాలని ధైర్యం చెప్పారు. దోషులకు శిక్ష పడేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ వైసిపి నాయకులు అధికార మదంతో టిడిపి కార్యకర్తలపై చేస్తున్న దాడులు మానుకోవాలని హెచ్చరించారు. 14వ వార్డులో వీధులలో మురికినీరు చేరి, చెట్లు పెరిగి పారిశుధ్యం క్షీణించిందని సోషల్ మీడియా ద్వారా, పత్రికల ద్వారా అధికారులను ఆ వార్డు కౌన్సిలర్‌లను ప్రశ్నించినందుకు, వైసిపి మూకలు రాడ్లతో బాజీ తలపై దాడీ చేసి చంపాలనిప్రయత్నం చేశారు. ఈ సందర్భంలో బాజీకి తీవ్రమైన గాయాలై ప్రాధమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో గుంటూరు తరలించటం జరిగిందన్నారు. ఈ సంఘటనకు కారణమైన వారిపై హత్యా ప్రయత్నం సెక్షన్ పెట్టకుండా, మంత్రి ప్రమేయంతో బెయిలబుల్ సెక్షన్లు పెట్టి నేరస్థులకు పోలీసులు కొమ్ముకాయటాన్ని ఆయన విమర్శించారు. తలకు 12 కుట్లు పడి కళ్లకు కట్టినట్లు కనపడుతున్నా దానికి సంబందించి సర్టిఫికెట్ వస్తేనే దాడి చేసిన వారిని అరెస్ట్ చేస్తామని చెబుతున్నపోలీసు అధికారులు తమ వైఖరి మార్చుకోవాలని ప్రత్తిపాటి చెప్పారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, రాష్ట్ర టిడిపి వాణిజ్యవిబాగం అధికార ప్రతినిధి షేక్ అబ్దుల్ రహమాన్, వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు ఉన్నారు.



# అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామంటూ కౌన్సిల్‌లో తీర్మానాలు తప్ప ఎక్కడా అభివృద్ధి కనపడటంలేదు

**చిలకలూరిపేట, నవంబర్4, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికలు జరిగి నూతనంగా కౌన్సిల్ ఎర్పడి సంవత్సరంన్నర కాలం అయినా పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలుఎక్కడా కనపడటంలేదని మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆరోపించారు. కేవలం కౌన్సిల్ సమావేశాలలో అభివృద్ధి చేస్తున్నామంటూ, చేయబోతున్నామంటూ తీర్మానాలు చేయటమే తప్ప అభివృద్ధి జాడఎక్కడా కనిపించటంలేదని వారన్నారు. ప్రతిపక్ష కౌన్సిలరు ల్లుగా టిడిపి కౌన్సిలర్లు గెలిచిన వార్డులలో అనేక సమస్యల మీద పలుమార్లు వినతిపత్రాలు అందించిన వాటి పరిష్కారం జరగలేదని వారన్నారు. 10వ వార్డులో కాలువలు కట్టామని అన్నారు. కానీ ఆ కాలువల మధ్యలో 5,6 సిమెంట్‌పోల్స్ ఉన్నా వాటిని ప్రక్కకు వేయలేదని, ఆ కారణంగా మురుగునీరు సక్రమంగా ప్రవహించటంలేదన్నారు. పట్టణంలో ఖాళీ స్థలాలకు కూడా పన్ను కట్టించుకుంటున్న మున్సిపల్ అధికారులు ఆఖాళీ స్థలాలలోనీరు నిలబడితే వాటిని పంపింగ్ చేయాల్సిన బాధ్యత మున్సిపాలిటీ మీద లేదా అని వారు ప్రశ్నించారు. మురుగు కాలువలలో పూడికలు తీస్తుంటే కొద్దిపాటి వర్షానికేమురుగు కాలువలో మురుగంతా రోడ్లపైకి ఎందుకు వస్తుందని వారు ప్రశ్నించారు. పట్టణంలో విషజ్వరాలతో ప్రజలు అల్లాడుతుంటే స్థానికంగా ఉన్న మంత్రి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజధానిని కాదని విశాఖ రాజధాని అని ఉద్యమం చేస్తున్న మంత్రిని ఏమనాలని వారు ప్రశ్నించారు. పంటలు నష్టపోయిన రైతులను ప్రత్తిపాటి ఆధ్వర్యంలో టిడిపి జాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు క్షేత్ర స్థాయికి వచ్చి పరిశీలించే విషయం తెలుసుకొని, ముందుగా ఒకరోజు హడావుడిగా పంటలు పరిశీలిస్తున్నట్లు రైతుల దగ్గరకు వెళ్లి మంత్రి మీడియాలో ప్రచారం చేయించుకోవటం తప్ప, వారికి నష్టపరిహారం అందించలేదని వారు విమర్శించారు. ఈ సమావేశ ంలో టిడిపి కౌన్సిలర్లు రాయని హరిత, జంగా సుజాత, కూనల లక్ష్మీ ప్రమీల, లక్ష్మి తిరుమల, కొత్తకుమారి, కంచర్ల కరుణ, టిడిపి నాయకుడు జంగా వినాయకరావు తదితరులు పాల్గొన్నారు.



# పండరీపురంలో కంపోస్ట్ ఎరువుతో పెంచిన పూల మొక్కలను పరిశీలించిన కమీషనర్

**చిలకలూరిపేట, నవంబర్4, ప్రభాతవార్త:** పట్టణంలోని పండరీపురంలో పురపాలక సంఘం స్వచ్ఛతకేదొరంగ్ కార్యక్రమంలో బాగంగా వల్లభనేని నాసరయ్య ఇంటిలోతడిచెత్త ద్వారా కంపోస్టింగ్ తయారుచేసి ఆ కంపోస్ట్ ద్వారా ఇంటి ఆవరణలో పెంచిన కూరగాయ మొక్కలు, పండ్ల మొక్కలను శుక్రవారం మున్సిపల్ కమీషనర్ చక్కల గోవిందరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన అందరి ఆరోగ్యం కోసం ఆర్గానిక్ కూరగాయలు ఇంట్లో పండించుకునేందుకు తడి చెత్త ద్వారా కంపోష్ట తయారుచేసుకొని వాటిని ఉపయోగించి అనేక ప్రయోజనాలు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య అధికారులు ఎ శ్రీనివాసరావు, యస్‌కె ఇస్మాయిల్, శానిటరీ మేస్త్రిలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా తెలుగుమహిళ కార్యదర్శిగా షేక్ గౌసియా నియామకం

**చిలకలూరిపేట, నవంబర్4, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా తెలుగుమహిళ కార్యదర్శిగా పట్టణానికి చెందిన షేక్ గౌసియా నియమితులయ్యారు. తననుఈ పదవిలో నియమించినందుకు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకు శుక్రవారం గౌసియా కృతజ్ఞతలు తెలియచేసింది. గౌసియా ఈ పదవిలో నియమితులు కావటంపట్ల నియోజకవర్గ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, రానున్న ఎన్నికలలో ప్రత్తిపాటి గెలుపుకు మహిళలందరిని కలుపుకొని విస్తృతంగా ప్రచారం చేస్తానని ఆమె ఈ సందర్భంగా తెలియచేశారు.



# గణపవరంలో సచివాలయం తనిఖీ

**నాదెండ్ల, నవంబర్4, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామంలో 4వ సచివాలయాన్ని శుక్రవారం మండల ప్రత్యేక అధికారి ధనలక్ష్మీ ఆకస్మికంగా తనిఖీచేసారు. ఈ సందర్భంగా సచివాలయంలోని రికార్డులన్నింటిని పరిశీలించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారా అని సిబ్బందిని ప్రశ్నించారు. ప్రజల సమస్యలను పెండింగ్‌లేకుండా వచ్చినవాటిని వచ్చినట్లుగా పరిష్కరించాలని, వారిని కార్యాలయం చుట్టూ త్రిప్పవద్దని ఆదేశించారు. ప్రత్యేక అధికారితోపాటు నాదెండ్ల యంపిడిఒ షేక్ జాకీర్‌హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.



# డాక్టర్ మధులతకు ఘనసత్కారం

**చిలకలూరిపేటటౌన్, నవంబర్4, ప్రభాతవార్త:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల లో పట్టణానికి చెందిన ప్రముఖవైద్యురాలువై మధులత వీణ వాయిద్యంలో ద్వితియస్థానం సాధించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక స్వచ్ఛంద సేవాసంస్థ ధూళిపాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ మధులతను సంస్థ చైర్మన్ ధూళిపాల రాజ్యలక్ష్మీ, సమాజసేవకుడు చుక్కా విన్సెంట్‌పాల్‌లు సత్కరించారు.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## : మంత్రి విడదల రజని

**యడ్లపాడు, నవంబర్ 4, ప్రభాతవార్త :** ప్రజా సం క్షేమమే పరమావధిగా వారి అభివృద్ధే ప్రధాన అజెండాగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ముందుకు సాగుతున్నారని, అన్ని వర్గాల ప్రజల అభివృద్దే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నారని వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు విడదల రజని పేర్కొన్నారు. మండల పరిధిలోని సందెపూడి గ్రామంలో శుక్రవారం రాత్రి గ్రామంలో నిర్వహించిన గడప గడపకు కార్యక్రమంలో అమె పాల్గొని ఇంటింటికి తిరుగుతూ గడచిన మూడు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం లబ్దిదారులకు అందజేసిన వివిధ సంక్షేమ పధకాలను వివరిస్తూ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మతిస్తిమితం కోల్పోయి చంద్రబాబు మాట్లాడుతున్నాడు

## : మంత్రి విడదల రజని

**యడ్లపాడు, నవంబర్ 4, ప్రభాతవార్త :** జగనన్న ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల ద్వారా ప్రజలందరూ సంతృప్తికరంగా ఉన్నారని, లక్షా ఎనభై కోటు ్ల డివిటి ద్వారా మహిళలకు అందజేయటంతో వారు సంతృప్తి కరంగా ఉన్నారని వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు విడదల రజని పేర్కొన్నారు. యడ్లపాడు మండల పరిధిలోని వంకాయలపాడు, మైదవోలు పంచాయితీ పరిధిలో ఉన్న స్పైసస్ పార్కులో ఈ నెల 11వ తేది రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఐటిసి నూతనంగా నిర్మాణంగావించిన స్పైసస్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి రానున్న సందర్భంగా శుక్రవారం అమె పార్కులో పర్యటించి సంబంధిత ఐటిసి ప్రతినిధులు మరియు జిల్లా అధికారులతో సమావేశ ఏర్పాట్లును పరిశీలించారు. అనంతరం అమె పాత్రికేయులతో మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి శంఖుస్థాపన గావించిన పార్కులో నేడు వైఎస్ జగన్‌మోహనరెడ్డి సహకారంతో పార్కు అభివృద్ధి దిశలో ముందుకు పోనున్నదని, ఇందులో భాగంగానే ఐటిసి కంపెనీ నూతనంగా ప్రాజెక్టు ప్రారంభం కాబోతున్నదని, దీనిని సీఎమ్ ప్రారంభించనున్నారని, అందులో బాగంగానే ఇక్కడ ఏర్పాట్లు పరిశీలించటం జరిగిందని, అలాగే ఐటిసి కంపెనీ ఏర్పాటుతో పరిసర ప్రాంతాల రైతులకు సంబంధించి పదివేల ఎకరాల పంటల అభివృద్ధి, ప్రాసెసింగ్ కంపెనీ చేసి అందుబాటులోకి తీసుకురానున్నారని, దీని కారణంగా స్థానిక ప్రజలకు సుమారు 15వందల మంది వరకు ఉపాధికల్పించనున్నారని, ఇందులో ప్రధానంగా మహిళలకు ప్రాధాన్యత ఉంటుందని, దీని ద్వారా పరిసర ప్రాంత వాసులకు ఎంతగానో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఒక వైపు సీఎమ్ ప్రజల కోసం రైతులకోసం కష్టపడుతుంటే మాజీ ముఖ్య మంత్రి చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని, ప్రజలు తిరగబడతారని అంటున్నారని, వైసీపి నాయకులపై ఇష్టవచ్చిన్నట్లు మాట్లాడుతున్నాడని, సిఎమ్‌ను పులివెందులలో గెలువు చూద్దాం అంటున్నారని, నాడు కుప్పంలో స్థానిక ఎన్నికలలో దిక్కులేక పులివెందులలో గెలవమని అంటున్నారని, ప్రజలు తిరగబడితేనే 23 సీట్లకు పరిమితం చేసిన విషయం మరచి పోరాదన్నారు. అధికార ం కోల్పోయి మతిస్తిమితం లేకుండా ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతున్నాడని, ప్రాథమిక హక్కుల గురించి మాట్లాడుతున్న చంద్రబాబు హాస్యాస్పదంగా ఉందని, నేడు అన్ని వర్గాలు సంతృప్తికంగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజలు తెలుగు దేశం పార్టీపై తిరగబడతారని, అపార్టీని బంగాళాఖాతంలో కలిపే రోజు దగ్గరలోనే ఉందని గుర్తుపెట్టుకోవాలన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు విడదల రజని

# ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**కొల్లిపర, నవంబరు 4 ప్రభాతవార్త:** ప్రతి కుటుంబానికి సంక్షేమ పధకాలు చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మున్నంగిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా సంక్షేమ పధకాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి, సర్పంచ్ వేమూరు దీనమ్మ, ఎంపిడిఓ శ్రీనివాసులు, తహశీల్ధార్ నాంచారయ్య, వైసీపీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఆళ్ళ శివనాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి, స్థానిక నాయకులు కళ్ళం వెంకటప్పారెడ్డి, మండల సమాఖ్య అద్యక్షురాలు సుజాత, ఎంపీటీసీ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



# సచివాలయ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి

**కొల్లిపర, నవంబరు 4 ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాల గురించి సచివాలయం సిబ్బంది పేద ప్రజలకు అవగాహన కలిగించాలని ఈఓపిఆర్‌డి సమతావాణి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చక్రాయపాలెం సచివాలయాన్ని ఆమె తనిఖీ చేసారు. సచివాలయంలోని రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సమతావాణి మాట్లాడుతూ సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది బాధ్యతగా సనిచేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మృత్యుంజయరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణానదిలో ఇసుక పరిశీలన

**కొల్లిపర, నవంబరు 4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొమ్మువానిపాలెం, మున్నంగి ఇసుక రీచ్‌లలో తహశీల్దార్, ఎంపిడిఓ శ్రీనివాసులు మైనింగ్ అధికారులతో కలసి మేటవేసిన బుసకను పరిశీలించారు. ఈ సందర్భంగా నాంచారయ్య మాట్లాడుతూ జగనన్నకాలనీల్లో నివేశన స్థలాలకు మెరక వేసేందుకు బుసక కావాల్సి వచ్చిందని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరిశీలించినట్లు తెలిపారు. కృష్ణానదిలో నీరు ఉన్నందున బుసక తరలించేందుకు అవకాశం లేదని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయనున్నట్లు చెప్పారు. తనిఖీ చేసిన వారిలో సర్వేయర్ వరప్రసాద్, ఆర్‌ఐ శ్రీనివాసరావు, విఆర్‌ఓ సాయి తదితరులు పాల్గొన్నారు.



# తెనాలి చేరిన ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు

**రేపల్లె, నవంబరు 4, ప్రభాతవార్త :** ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నతపాఠశాలల విద్యార్థులకు అందించటానికి పాఠ్యపుస్తకాలు తెనాలి చేరాయని ఎంఇఒ ఎం లక్ష్మీనారాయణ తెలిపారు. మండల పాయింట్ తాలూకా ఉన్నతపాఠశాల లో ఈ పుస్తకాలను భద్రపరిచామన్నారు. రెండు రోజుల్లో పుస్తకాలు విద్యార్థులకు అందజేస్తామని విషయాన్ని ప్రధానోపాధ్యాయులకు తెలియజేశామన్నారు.



